JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । బుధవారం 08-04-2026
Medchal - Malkajgiri । Wednesday 08-04-2026
Follow: jayabherinews
సంపుటి : 02 । సంచిక : 311
పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 311 । Pages : 8 । ₹: 5



6 లో



**రేవంత్ రెడ్డి పాలన రాక్షస పాలన**

రాష్ట్రంలో ఉన్న దళిత, గిరిజనుల భూములను అక్రమంగా లాక్కుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఉసురు పోసుకునే ప్రభుత్వంలా మారిపోయింది. రేవంత్ రెడ్డి పోలీసులను వాడుకుని పోలీసు రాజ్యం నడిపిస్తున్నాడు.

**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**



**శంకుస్థాపనలకే పరిమితమైంది**

రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ఇద్దరూ కలిసి ఆరు గ్యారంటీలు, రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొంటున్నామని నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇప్పటివరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఒక్క కొత్త పని కూడా చేయలేదు.. చేసిన అది శంకుస్థాపనలకే పరిమితమైంది. మా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పూర్తయిన చనాకాకొరాట ప్రాజెక్టును దొంగచాటుగా వచ్చి ప్రారంభించారు.. మిగిలిన చనాకాకొరాట ప్రాజెక్టు కాలువలు మాత్రం పూర్తి చేయలేదు. కాలువలు పూర్తికాక 50 వేల ఎకరాలకు నీరు అందడం లేదు. కాలువలు పూర్తి చేయడం రాదు కానీ.. కొత్త లిఫ్ట్ లు కడతామని అంటున్నారు.

**మాజీ మంత్రి జోగు రామన్న**



**కంపెనీలు పెట్టేందుకు కేసీఆర్ ప్రభుత్వం**

పరిగి నియోజకవర్గంలో వేలాది ఎకరాలు సేకరిస్తే.. అక్కడ కంపెనీలను ఏర్పాటు చేసే తెలివి లేక, కాళ్లాపూర్‌లో పేద రైతుల భూములను ఈ కాంగ్రెస్ దద్దమ్మలు సేకరిస్తున్నారు.కాళ్లాపూర్, రాపోలులో భూ సేకరణ ఆపేంతవరకు బాధితుల పక్షాన బీఆర్ఎస్ నిలబడుతుంది.

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని బర్తరఫ్ చేయాలి**

రాష్ట్రంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రియల్ ఎస్టేట్ రాబందులా మారిపోయాడు. సిగ్గులేకుండా రైతులు బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కంపెనీ అంటుంది. రేవంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఇద్దరూ కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు.

**ఎమ్మెల్సీ శ్రవణ్ దాసోజు**



# ప్రశ్నిస్తే సంకెళ్లా?

అక్రమంగా నిర్బంధించిన నాయకులను వెంటనే విడుదల చేయాలని, భూ సేకరణను తక్షణమే నిలిపివేయాలని ఆయన డిమాండ్.. బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మెతుకు ఆనంద్, ఇతర నేతల అరెస్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం

- **సోషల్ మీడియా వారియర్స్ గొంతు నొక్కిన రేవంత్ సర్కార్.. బుద్ధి చెప్పిన సుప్రీంకోర్టు!**
- **తప్పుడు కేసుల కాంగ్రెస్ సర్కార్‌ను.. తుక్కు రేగ్గొడదాం!**

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 7 :**

తమ భూమిని కాపాడుకోవాలని పోరాడుతున్న రైతులకు బాసటగా నిలిచేందుకు వెళ్తున్న మాజీ మంత్రి హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఇతర నేతలను అక్రమంగా గృహనిర్బంధం చేయడం, అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్య అని కేటీఆర్ అభివర్ణించారు. ప్రశ్నించే గొంతులను పోలీసుల బలంతో నొక్కాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆయన మండిపడ్డారు. పరిగి నియోజకవర్గంలోని కాడ్లాపూర్, రాపోలు గ్రామాల్లో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల నుండి 1200 ఎకరాల భూమిని బలవంతంగా లాక్కోవడాన్ని కేటీఆర్ తీవ్రంగా తప్పుపట్టారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను గాలికొదిలి పేదల భూములపైన పడిందన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయకుండా రైతులను అరిగోస పెడుతున్న ప్రభుత్వం, ఇప్పుడు పరిశ్రమల పేరుతో భూ సేకరణకు దిగడం దుర్మార్గమని పేర్కొన్నారు. గత రెండున్నరేళ్లలో ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాని ఈ సర్కార్, భూములను దోచుకోవడంలో మాత్రం విపరీతమైన ఆసక్తి చూపిస్తోందని, కాంగ్రెస్ నేతలు దొంగల్లా ఊళ్లు పంచుకుంటున్నట్లు భూములను కబ్జా చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్త కాదని, ఉద్యమ కాలం నుండే ఇవన్నీ ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడ్డామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం తాటాకు చప్పుళ్లకు, బెదిరింపులకు ఎవరూ భయపడేది లేదని, ప్రజల పక్షాన పోరాటం ఆగదని హెచ్చరించారు. ప్రభుత్వం ఎంత అణచివేతకు పాల్పడినా, బాధితులకు అండగా ఉంటామన్నారు.

## పరిగి భూ సేకరణం

- **నేతల అరెస్ట్ లు**
- **రైతుల పోరాటానికి మద్దతుగా బీఆర్ఎస్**



**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 7 :**

పరిగి భూ సేకరణ బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతల అరెస్టులు, గృహనిర్బంధాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను ఆయన 'పిరికిపంద చర్యలు'గా అభివర్ణించారు. పరిగి నియోజకవర్గంలో తమ భూములను కాపాడుకోవడానికి పోరాడుతున్న రైతులకు మద్దతు తెలపడం నేరమా? అని కేటీఆర్ ప్రశ్నించారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ...మిగతాది 2 లో

## పోలీసు స్టేషన్ ముందు రైతుల ఆందోళన

**జయభేరి, పరిగి :**

పరిగి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ పేరిట 1200 ఎకరాల రైతుల భూమిని గుంజుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు చేస్తున్న ఈ కార్యక్రమానికి పోలీసులు అనుమతి నిరాకరించారు. తమకు మద్దతుగా హరీష్ రావు వస్తున్నాడని అనుమతి ఇవ్వకుండా రైతులను పరిగి పోలీస్ స్టేషన్లో పెట్టినట్లు రైతులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో పోలీస్ స్టేషన్ ముందు కాళ్లాపూర్ రైతులు, గ్రామస్తుల ఆందోళనకు దిగారు. తమ 1200 ఎకరాలు పోతున్నాయని రైతులు చేస్తున్న రైతుల రిలే నిరవధిక దీక్షకు మద్దతుగా మంగళవారం హరీష్ రావు రానున్న నేపథ్యంలో పర్మిషన్ కోసం పోలీస్టేషన్కు గ్రామ రైతులు వచ్చారు. వారికి పోలీసులు పర్మిషన్ ను నిరాకరించించారు. శాంతియుతంగా నిరసన తెలిపితే పర్మిషన్ ఎందుకు ఇవ్వరు అంటూ రైతులు నిలదీసారు. పోలీస్టేషన్ ముందు కాళ్లపూర్ గ్రామస్తులు, రైతులు బైఠాయించారు. కొంతమంది రైతులను గ్రామస్తులను పోలీస్టేషన్ లోనే ఉంచివేసారు. ఈ ఆందోళనలో పోలీస్టేషన్ గేట్ ను పోలీసులు మూసివేయడంతో రైతులు గేటు పైకి ఎక్కి ఆందోళన చేపట్టారు.

## కాల్పుల విరమణ అడుగులు



**జయభేరి, న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 :**

అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించి, యుద్ధాన్ని నిలిపివేసేందుకు అంతర్జాతీయ స్థాయిలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. గత ఫిబ్రవరి 28 నుండి కొనసాగుతున్న అమెరికాఇజ్రాయెల్ మరియు ఇరాన్ యుద్ధానికి తాత్కాలికంగా ముగింపు పలికేందుకు ఒక ముసాయిదా ప్లాన్ సిద్ధమైంది. దీని ప్రకారం 45 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించాలని మధ్యవర్తులు ప్రతిపాదించారు. ఈ గడువులోగా రెండు దేశాలు చర్చలు జరిపి, యుద్ధానికి శాశ్వత ముగింపు పలికేలా ఒక సమగ్ర ఒప్పందానికి రావాలనేది ఈ ప్లాన్ ముఖ్య ఉద్దేశ్యం.ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని తక్షణమే తెరవాలని ఈ ప్రతిపాదనలో సూచించారు. ...మిగతాది 2 లో

**మోసం జరిగిన.. లావాదేవీలు చట్టపరంగా శూన్యం**

2 లో



# పాఠ్యాంశాలు నవీకరణ

- **కాలేజీ విద్య రీ-ఓరియెంటేషన్**
- **ఉచిత ఇళ్ల స్థలాల పంపిణీ వేగవంతం కావాలి**
- **విద్యుత్ తీగల వల్ల ప్రమాదాలు జరగకూడదు**
- **ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**
- **అవేర్ 2.0 మొబైల్ యాప్ లాంఛ్ చేసిన ముఖ్యమంత్రి**

**జయభేరి, అమరావతి, ఏప్రిల్ 7 :**

ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పథకాలు.. కార్యక్రమాలను పక్కా ప్రణాళికలతో అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు.. సంతృప్తి కలిగించే రీతిలో సేవలు అందించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునే విషయంలో ఎలాంటి జాప్యమూ జరగకూడదని ముఖ్యమంత్రి ఆదేశించారు. మంగళవారం ఆర్టీజీస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఈ ఏడాదిలో మరోసారి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకున్నాం. ఆ దిశగా గృహ నిర్మాణ శాఖ వేగంగా పనిచేయలి. టిడ్కో ఇళ్లు కాకుండానే మరో 5 లక్షలకు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలి. ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసే విషయంలో ఎక్కడా ఆలస్యం కాకూడదు. ...మిగతాది 2 లో

## మేలో విస్తరణ పక్కా



**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 7 :**

తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం అందరి దృష్టి కేబినెట్ విస్తరణ అంశంపైనే కేంద్రీకృతమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మంత్రివర్గంలో ఖాళీలను ఎప్పుడు భర్తీ చేస్తారు, ఎవరికి ఉద్వాసన పలుకుతారు అనే అంశంపై రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుండటంతో ఈ కసరత్తు మే నెల వరకు వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ అధిష్టానం మొత్తం ఈ ఎన్నికలపైనే దృష్టి ...మిగతాది 2 లో

**కాంగ్రెస్ తోనే సుస్థిర పాలన సాధ్యం**

2 లో

మొదటిపేజీ తరువాయి

## పరిగి భూ సేకరణం

ఇంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ వంటి నేతలను అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన అన్నారు.
రైతుల ఆవేదనను వినాల్సింది పోయి, వారికి మద్దతుగా వస్తున్న విపక్ష నేతలపై ఆంక్షలు విధించడం ద్వారా ప్రభుత్వం తన బలహీనతను బయటపెట్టుకుంటోందని కేటీఆర్ విమర్శించారు. "అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్తేమీ కాదు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి ఇలాంటి ఎన్నో ఆంక్షలను ఎదుర్కొన్నాం.
ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడతాం" అని స్పష్టం చేశారు.పరిగిలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల అనుమతి లేకుండా సాగిస్తున్న బలవంతపు భూసేకరణను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ఎంతటి పోరాటానికైనా సిద్ధమని, బాధితులకు అండగా ఉంటామని చెప్పారు. అక్రమంగా నిర్బంధించిన నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**హరీశ్ రావు అరెస్ట్...**

వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రంగా వ్యతిరేకించారు. బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న ఆయనను పోలీసులు గృహనిర్బంధం చేయడంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. తనను హౌస్ అరెస్ట్ చేయడంపై హరీశ్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల భూములపై దండయాత్ర చేస్తోందని హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.
వికారాబాద్, భువనగిరి వంటి ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన అసైన్డ్ భూములను ఇండస్ట్రియల్ పార్కుల పేరుతో లాక్కునేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇస్తోందని ఆయన విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీ భూములకు పట్టా భూములతో సమానంగా పరిహారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్, ఇప్పుడు కోటి రూపాయల విలువైన భూమిని రూ. 10, 20 లక్షలకే గుంజుకుంటోందని ధ్వజమెత్తారు.శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలను అరెస్ట్ చేయడం, టెంట్లను పీకేయడం 'ప్రజాపాలన' అనిపించుకోదని, ఇది పేదల పొట్ట కొట్టే 'భక్షక పాలన' అని దుయ్యబట్టారు. ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూసేకరణ నోటిఫికేషన్ను ఉపసంహరించుకుని, 22A నిషేధిత జాబితాను రివ్యూ చేసే వరకు రైతుల తరఫున బీఆర్ఎస్ పోరాటం ఆపదని స్పష్టం చేశారు.
వికారాబాద్ జిల్లాకు సీఎం, స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్నా, అది జిల్లాకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు తనను అడ్డుకోలేరని, బాధితులను పరామర్శించేందుకు కచ్చితంగా పరిగి వెళ్లి తీరుతానని హరీశ్ రావు హెచ్చరించారు.

## మేలో విస్తరణ పక్కా

సారించడంతో తెలంగాణలో మార్పులకు ముహూర్తం ప్రస్తుతానికి దూరమైంది.అధిష్టానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు ప్రస్తుతం కేరళ సహా ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఈ కీలక సమయంలో కేబినెట్ విస్తరణ చేపడితే పార్టీలో అంతర్గత విభేదాలు తలెత్తి ఎన్నికల వ్యూహాలపై ప్రభావం పడుతుందని హైకమాండ్ భావిస్తోంది. ఎన్నికల ప్రక్రియ ముగిసి ఫలితాలు వెలువడిన తర్వాతే తెలంగాణలో పూర్తిస్థాయి మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఉంటుందని ముఖ్యమంత్రి స్వయంగా స్పష్టం చేయడంతో ఆశావహులు తమ ప్రయత్నాలను తాత్కాలికంగా నెమ్మదించారు.ఈసారి విస్తరణ కేవలం ఖాళీగా ఉన్న ఆరు స్థానాల భర్తీకే పరిమితం కాకుండా ఒక భారీ ప్రక్షాళన దిశగా సాగనుంది.
మంత్రుల గత ఏడాది కాలం పనితీరుపై ముఖ్యమంత్రి ఇప్పటికే ఒక ప్రోగ్రెస్ రిపోర్ట్ సిద్ధం చేసినట్లు సమాచారం. శాఖల వారీగా సాధించిన పురోగతి, ప్రజల్లో ఉన్న వ్యతిరేకత, మంత్రులపై వస్తున్న ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని ఇద్దరు లేదా ముగ్గురు పాత వారిని తప్పించే అవకాశం ఉంది. పనితీరు సరిగ్గా లేని వారి స్థానంలో కొత్త రక్తానికి అవకాశం ఇచ్చి పాలనలో వేగం పెంచాలని రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు.సామాజిక సమీకరణాల పరంగా ఈ విడత విస్తరణలో భారీ మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇప్పటివరకు మంత్రివర్గంలో తగిన ప్రాతినిధ్యం లేని బీసీ సామాజిక వర్గానికి అలాగే లంబాడా వర్గానికి కచ్చితంగా చోటు కల్పించనున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి ప్రాతినిధ్యాన్ని పెంచేలా ముఖ్యమంత్రి తన బృందాన్ని తీర్చిదిద్దుతున్నారు.
మైనారిటీ కోటాలో మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్ పేరు పరిశీలనలో ఉన్నప్పటికీ ఆయనకు మంత్రి పదవి దక్కుతుందా లేదా కీలక నామినేటెడ్ పదవితో సరిపెడతారా అనేది ఐదు రాష్ట్రాల ఫలితాల అనంతరం తేలనుంది. విస్తరణ వార్తలతో ఆశావహ ఎమ్మెల్యేల్లో టెన్షన్ పెరిగింది. సీనియర్ నేతలు రాజగోపాల్ రెడ్డి, శ్రీధర్ బాబు వంటి వారు తమ ప్రాధాన్యతలను కాపాడుకునే ప్రయత్నం చేస్తుండగా మరికొందరు కొత్తగా చోటు దక్కించుకోవడానికి ఢిల్లీ స్థాయిలో పైరవీలు ముమ్మరం చేశారు.
తమ పదవులు ఊడుతాయన్న భయంతో కొందరు మంత్రులు అధిష్టానం పెద్దలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఇదే సమయంలో కీలక నామినేటెడ్ పదవుల భర్తీ కూడా ఉండటంతో పార్టీలో పదవుల వేట తీవ్రతరమైంది. తెలంగాణ కేబినెట్ మార్పులు జాతీయ రాజకీయాల ఫలితాలతో ముడిపడి ఉన్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించే సీట్ల ఆధారంగా అధిష్టానం ముఖ్యమంత్రికి ఇచ్చే స్వేచ్ఛ ఆధారపడి ఉంటుంది. మే నెలలో ఫలితాలు వచ్చిన వెంటనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. అందుకే పాలనలో తనదైన ముద్ర వేసేలా సమర్థులైన వారితో కూడిన సరికొత్త రేవంత్ మార్క్ కేబినెట్ మే నెలలో రూపుదిద్దుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.

## పాఠ్యాంశాలు నవీకరణ

ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా ఇళ్ల నిర్మాణం చేపడుతున్నాం.. లబ్ధిదారుల్లో సంతోషం వ్యక్తమవుతోంది. ఇది కొనసాగాలి. ఇళ్ల నిర్మాణంతో పాటు... ఇంటి స్థలాల పంపిణీ ప్రక్రియను వీలైనంత త్వరగా ప్రారంభించాలి. సుమారు 2 లక్షల మంది ఇళ్ల స్థలాలు కోరినట్టు సర్వేలో తేలింది. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి.
ఇళ్ల నిర్మాణాన్ని ఎంత వేగంగా చేపడుతున్నారో.. ఇళ్ల స్థలాల పంపిణీని కూడా అదే స్థాయిలో చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఇక వర్షాకాలంలో ఇసుక సరఫరాలో ఇబ్బందులు రాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలకు ఇసుకను ఉచితంగా ఇస్తున్నాం. ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని వదులుకుంటున్నాం.
రీచుల వద్ద, స్టాక్ యార్డుల వద్ద రవాణ పేరుతో కానీ... ఇతర పేర్లతో ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడానికి వీల్లేదు. దీనిపై పటిష్ట నిఘా పెట్టాలి' అని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమీక్ష అనంతరం ఆర్టీజీఎస్ రూపొందించిన అవేర్ 2.0 మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్లో లాక్డౌన్..!

**ఇస్లమాబాద్ :**

యుద్ధం కారణంగా దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభం, ఇంధన కొరతతో సతమతమవుతున్న నేపథ్యంలో పాకిస్థాన్ ప్రభుత్వం 'స్మార్ట్ లాక్డౌన్' విధించింది. ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా, ఈ రోజు నుంచి షాపింగ్ మాల్స్ను రాత్రి 8 గంటలకల్లా, బేకరీలు, రెస్టారెంట్లు, ధాబాలు, ఫంక్షన్ హాళ్లను రాత్రి 10 గంటలకల్లా మూసివేయాలని పేర్కొంది. ఇది పంజాబ్, ఖైబర్ పఖ్తూన్ఖ్వా, బలూచిస్తాన్, ఇస్లామాబాద్, గిల్గిత్‌బాల్టిస్తాన్ మరియు పీవోకే ప్రాంతాలకు వర్తిస్తుందని పేర్కొంది.

# డా. యాసీన్ అన్వర్ బాషా..
# భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే శిల్పి

- ఒక విజన్ ఉన్న విద్యావేత్త...
- మంచి ఆలోచనల ఆర్కిటెక్ట్...
- ఒక మీడియా మాస్టర్‌మైండ్...
- ఒక నిరంతర మార్పు ప్రయాణం..
- విద్యా రంగానికి నూతన దిశ చూపుతున్న శిక్షకుడు డా.యాసీన్ అన్వర్ బాషా

**జయభేరి, హైదరాబాద్ :**



**సమాజం మనకేమిచ్చింది అని కాదు మనం సమాజానికి ఏమి అన్నది ముఖ్యం.. అదే కోవకు చెందిన మహానుభావులు కొందరు ఉంటారు.. అందులో ప్రథమంగా నవీన ఆధునిక కాలానికి చెందిన అభినవ శిల్పి..**
సమాజాన్ని అర్థం చేసుకుని కమ్యూనికేషన్ ద్వార మార్పు తీసుకువచ్చే చైతన్య శక్తి ఆయనది. నవ తరానికి ఒక గురువు మాత్రమే కాదు, భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే శిల్పి కూడా. పరిశోధకుడిగా లోతైన ఆలోచనలు, శిక్షకుడిగా ప్రేరణాత్మక బోధన, నాయకుడిగా మార్పు దిశగా అడుగులు, ఈ మూడు లక్షణాలు ఆయన వ్యక్తిత్వాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయి. ఆయనే డా.యాసీన్ అన్వర్ బాషా...
విద్య, మీడియా, సామాజిక అభివృద్ధి రంగాలు, ఒక్కొక్కటి వేర్వేరు ప్రపంచాల్లా కనిపించినా... వాటిని ఒకే దారిలో నడిపిస్తూ సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచిన డా. యాసీన్ అన్వర్ బాషా.. దాదాపు రెండున్నర దశాబ్దాలకుపైగా ఉన్న అనుభవంతో ఆయన సాధించిన ప్రతిష్ఠ, ప్రభావం, సేవలు.. ఇలా ఎన్నెన్నో... ఇవన్నీ కలిసి ఆయనను ఒక సాధారణ వ్యక్తి నుంచి అసాధారణ వ్యక్తిగా నిలబెట్టాయి. ఆంధ్రప్రదేశ్‌లోని కంభం ప్రాంతంలో పుట్టి, అక్కడి నుంచే తన ప్రయాణాన్ని ప్రారంభించిన యాసీన్ అన్వర్ బాషా, తన కృషి, పట్టుదలతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన మేధావిగా ఎదిగారు. విద్యపై ఆయనకు ఉన్న అభిరుచి, సమాజంపై ఉన్న బాధ్యతా భావం ఆయనను ఎప్పటికప్పుడు కొత్త మార్గాలు వెతుక్కునేలా చేసింది.
విద్యలో మార్పు కోసం పోరాడిన మార్గదర్శి ప్రాథమిక విద్యార్థుల అభ్యాస నాణ్యతను మెరుగుపర్చడం అనేది ఒక పెద్ద సవాలు. కానీ ఈ సవాలును అవకాశంగా మార్చుకున్నాడు డా. యాసీన్ అన్వర్ బాషా. పాఠ్యపద్ధతుల ఆధారంగా రూపొందించిన విద్యా చిత్రాలు, ఉపాధ్యాయుల సామర్థ్య వికాసంపై ఆయన చేసిన కృషి విద్యారంగంలో ఒక కొత్త దిశను చూపించాయి. విద్యను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా, విజువల్ లెర్నింగ్ ద్వారా పిల్లల్లో ఆసక్తి పెంచే ప్రయత్నం ఆయన ప్రత్యేకత.
మీడియా రంగంలో ముద్ర వేసిన నిపుణుడు వార్త, ఆంధ్రజ్యోతి, ఈనాడు, ABNఆంధ్రజ్యోతి వంటి ప్రముఖ మీడియా సంస్థల్లో జర్నలిస్టుగా, సీనియర్ ప్రొడ్యూసర్‌గా పనిచేసిన అనుభవం, ఆయనకు మీడియా లోతులను అర్థం చేసుకునే శక్తిని ఇచ్చింది. విజువల్ స్టోరీటెల్లింగ్‌లో ఆయన నైపుణ్యం, వార్తను ప్రజల మనసుల్లో నిలిచేలా చెప్పగల సామర్థ్యం, ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టాయి.

**సామాజిక మార్పు కోసం కమ్యూనికేషన్ ఆయుధం**

సోషల్ అండ్ బిహేవియర్ చేంజ్ కమ్యూనికేషన్ (ఎస్బీసీసీ ) రంగంలో ఆయన చేసిన కృషి విశేషం. యూనిసెఫ్ విద్యా ప్రాజెక్టుల్లో రాష్ట్ర స్థాయి ప్రోగ్రామ్ మేనేజర్‌గా పనిచేస్తూ ఉపాధ్యాయ శిక్షణ, పాఠ్య విధానాల రూపకల్పన, విద్యా డాక్యుమెంటరీల నిర్మాణంలో ఆయన చూపిన ప్రతిభ సమాజంలో స్థిరమైన మార్పుకు దోహదపడింది. అకడమిక్ రంగంలో ఆదర్శప్రాయ గురువు జర్నలిజం & మాస్ కమ్యూనికేషన్‌లో పీహెచ్‌డీ థీసిస్ సమర్పించడం ద్వారా అకడమిక్ రంగంలో తన ప్రావీణ్యాన్ని చాటుకున్న ఆయన, హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుండి కమ్యూనికేషన్‌లో మాస్టర్స్ డిగ్రీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలో సోషల్ వర్క్‌లో డిగ్రీ సాధించడం ద్వారా తన విద్యా పునాది మరింత బలపరచుకున్నారు. అయితే ఆయన ప్రతిభ అక్కడితో ఆగలేదు. లోయోలా అకాడమీ, కె.ఎల్. యూనివర్సిటీ వంటి ప్రముఖ విద్యాసంస్థల్లో అధ్యాపకుడిగా సేవలందిస్తూ, కేవలం బోధనకే పరిమితం కాకుండా సిలబస్ రూపకల్పనలో, ఆధునిక విద్యా విధానాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు.
విద్యార్థులలో ప్రాయోగిక జ్ఞానాన్ని పెంపొందించే విధంగా ఆయన రూపొందించిన బోధనా విధానాలు, అకడమిక్ వ్యవస్థలో నూతన మార్పులకు నాంది పలికాయి. ఈ విధంగా డా.యాసీన్ అన్వర్ బాషా విద్యను ఒక సాధనంగా కాకుండా, సమాజ నిర్మాణానికి ఉపయోగపడే శక్తిగా మలిచిన అరుదైన విద్యావేత్తగా నిలిచారు.

**బహుముఖ ప్రతిభ..**
**ఒకే వ్యక్తిలో ఎన్నో శక్తులు**

జర్నలిజం, కమ్యూనికేషన్, సోషల్ వర్క్ రంగాలను సమన్వయం చేసిన ఆయన విద్యార్థతలు, పరిశోధనలపై ఆసక్తి, శిక్షణలో నైపుణ్యం, ఇవన్నీ కలిసి ఆయనను ఒక బహుముఖ ప్రతిభాశాలిగా నిలబెట్టాయి. పీహెచ్‌డీ స్థాయి పరిశోధనతో ఆయన అకడమిక్ ప్రపంచంలో తన స్థాయిని మరింత పెంచుకున్నారు.

**స్ఫూర్తిదాయక ప్రయాణం..**
**భవిష్యత్తుకు దారి**

డా. యాసీన్ అన్వర్ బాషా ప్రయాణం ఒక వ్యక్తి కృషి ఎంత దూరం తీసుకెళ్తుందో చూపించే ఉదాహరణ. విద్య, మీడియా, సమాజం...ఈ మూడు రంగాల్లో సమానంగా ముద్ర వేసిన ఆయన, నిజంగా ఒక మార్పు నాయకుడు. “విద్య ద్వారా మార్పు, మీడియా ద్వారా ప్రభావం, కమ్యూనికేషన్ ద్వారా సమాజ నిర్మాణం” ఈ సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టిన వ్యక్తి డా. యాసీన్ అన్వర్ బాషా. ఇలాంటి మహనీయులు సమాజానికి దిక్సూచిలు. ఆయన చూపిన మార్గం అనేక మందికి ప్రేరణగా నిలుస్తోంది... ఇంకా నిలుస్తూనే ఉంటుంది.

## కాల్పుల విరమణ

ఇరాన్ ఈ జలసంధిని మూసివేయడంతో గ్లోబల్ మార్కెట్‌లో చమురు ధరలు ఆకాశాన్ని తాకాయి. అయితే, దీనిని తెరవాలంటే అమెరికా తన ఆంక్షలను సడలించాలని, కేవలం తాత్కాలిక కాల్పుల విరమణ కోసం జలసంధిని తెరవలేమని ఇరాన్ స్పష్టం చేస్తోంది. ఈ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు పాకిస్థాన్, ఈజిప్టు , తుర్కియే దేశాలు చురుగ్గా వ్యవహరిస్తున్నాయి. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ నేతృత్వంలో ఈ చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ , ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ మధ్య ఈ మూడు దేశాలు రాయబారం నడుపుతున్నాయి. ఇస్లామాబాద్ అకార్డ్ పేరుతో ఈ ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ జలసంధిని తెరవకపోతే ఇరాన్‌లోని కీలక మౌలిక సదుపాయాలు, విద్యుత్ కేంద్రాలు, వంతెనలపై భారీ దాడులు చేస్తామని హెచ్చరించారు. అయితే, చర్చలు సఫలమయ్యే అవకాశాలు ఉన్నాయని, సోమవారం నాటికి ఒక నిర్ణయం వచ్చే అవకాశం ఉందని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.
ఈ ఒప్పందం గనుక కుదిరితే, గత ఆరు వారాలుగా ప్రపంచాన్ని వణికిస్తున్న యుద్ధం ఆగిపోయి, చమురు సరఫరా యథాతథ స్థితికి చేరే అవకాశం ఉంది. స్తుతానికి ఇరాన్ ఈ జలసంధి గుండా కేవలం కొన్ని ఎంపిక చేసిన దేశాల నౌకలను మాత్రమే అనుమతిస్తోంది. దీని వల్ల ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాకు ఆటంకం కలుగుతోంది. అయితే, మధ్యవర్తుల ప్రతిపాదన ప్రకారం, యుద్ధం ముగిసేలోపు ఇరాన్ ఈ జలసంధిని పూర్తిగా తెరవాల్సి ఉంటుంది. దీనికి ప్రతిగా అమెరికా తన దాడులను నిలిపివేసి, శాంతి చర్చలకు మొగ్గు చూపాలని సూచించారు.ఈ చర్చల్లో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయన ఆదివారం రాత్రంతా అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, చర్చల ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీలతో ఫోన్లో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. అమెరికా పంపిన 15 అంశాల శాంతి ప్రణాళికను కూడా పాకిస్థాన్ ఇరాన్‌కు చేరవేసింది. అయితే, అమెరికా డిమాండ్లు చాలా కఠినంగా ఉన్నాయని ఇరాన్ ప్రాథమికంగా పెదవి విరిచింది.ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ విదేశాంగ శాఖ స్పందిస్తూ.. అల్టిమేటంలు, యుద్ధ నేరాలకు పాల్పడతామనే బెదిరింపుల మధ్య చర్చలు జరపడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. గత కొద్ది రోజులుగా ఇజ్రాయెల్, అమెరికా జరిపిన దాడుల్లో ఇరాన్‌లోని యూనివర్సిటీలు, ఆసుపత్రులు, చమురు కేంద్రాలు దెబ్బతిన్నాయని, దీనికి పరిహారం చెల్లిస్తేనే జలసంధిని తెరుస్తామని కొందరు ఇరాన్ అధికారులు వాదిస్తున్నారు. అలాగే, గాజా లేదా లెబనాన్ తరహాలో పేరుకు కాల్పుల విరమణ ఉండి, అమెరికా ఎప్పుడు పడితే అప్పుడు దాడులు చేస్తుందనే భయం కూడా ఇరాన్‌లో నెలకొంది.ఇప్పటివరకు జరిగిన అమెరికాఇజ్రాయెల్ , ఇరాన్ యుద్ధంలో ఇరాన్‌లో 2,000 మందికి పైగా మరణించారు. లెబనాన్‌లో 1,500 మంది, ఇరాక్ , గల్ఫ్ దేశాల్లో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. అమెరికా కూడా 13 మంది సైనికులను కోల్పోయింది. ట్రంప్ విధించిన గడువు లోపు మధ్యవర్తుల ప్రయత్నాలు సఫలమైతేనే ప్రపంచం మరో పెను విపత్తు నుంచి తప్పుకునే అవకాశం ఉంటుంది.

# మోసం జరిగిన.. లావాదేవీలు చట్టపరంగా శూన్యం

- “శ్రీ సాయినాథ్ గార్డెన్స్” లేఅవుట్‌కు సంబంధించిన భారీ స్థాయి భూమి మోసం
- అమ్మిన ప్లాట్లను మళ్లీ వ్యవసాయ భూమిగా చూపిస్తూ, బ్యాంకులకు మార్ట్గేజ్ చేసి, మూడవ వ్యక్తుల పేర్ల పై పట్టాదార్ పాస్‌బుక్స్
- పరిపాలనలో తీవ్రమైన లోపాలు

**జయభేరి, సంగారెడ్డి :**


Prajavani Acknowledgement Receipt


| | |
|---|---|
| Name | :Dhanraj |
| Mobile No. | : 9666592386 |
| Address | :Rudraram,Rudraram,Rudraram |
| Village | :RUDRARAM |
| Mandal | :PATANCHERU |
| Grievance Subject | :Requests |

Your Grievance is Registered vide Registration no.SRDDC/E/2026/00416 On06-04-2026Please keep the registration number for all future correspondence. Your Grievance is sent to District Collectorate Sangareddy

06 APR 2026



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామంలో ఉన్న “శ్రీ సాయినాథ్ గార్డెన్స్” లేఅవుట్‌కు సంబంధించిన భారీ స్థాయి భూమి మోసం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన ధరణి (భూ భారతీ) రికార్డుల మార్పిడి, అక్రమ రిజిస్ట్రేషన్లు, అధికార వ్యవస్థ దుర్వినియోగాన్ని స్పష్టంగా బయటపెడుతోంది. 78 సంవత్సరాల వృద్ధురాలు ముదమాల పద్మలత 2004 సంవత్సరంలో G.P.R.హౌసింగ్ సంస్థ నుండి రిజిస్ట్రేషన్ ద్వారా ప్లాట్లు కొనుగోలు చేశారు. ఈ భూమి వ్యవసాయ భూమి నుండి నాన్‌అగ్రికల్చరల్ రెసిడెన్షియల్ లేఅవుట్‌గా మార్చి, ప్లాట్లు చేసి అమ్మబడింది. ఒకసారి లేఅవుట్ ఏర్పడిన తర్వాత ఆ భూమి శాశ్వతంగా వ్యవసాయ భూమి లక్షణాన్ని కోల్పోతుంది. అయితే, తరువాత జరిగిన పరిణామాలు తీవ్రమైన మోసాన్ని సూచిస్తున్నాయి. సంబంధిత డెవలపర్, ఇతరులు ఇప్పటికే అమ్మిన ప్లాట్లను మళ్లీ వ్యవసాయ భూమిగా చూపిస్తూ, బ్యాంకులకు మార్ట్గేజ్ చేసి, మూడవ వ్యక్తుల పేర్లపై పట్టాదార్ పాస్‌బుక్స్ పొందించి, అదే భూమిపై మళ్లీ రిజిస్ట్రేషన్లు చేయడం ద్వారా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడ్డారు. ధరణి (భూ భారతీ) రికార్డులు పరిశీలిస్తే, లేఅవుట్‌లోని సర్వే నంబర్లు ఇంకా వ్యవసాయ భూమిగా చూపబడుతున్నాయి, కొత్తగా పాస్‌బుక్స్ జారీ చేయబడ్డాయి, ఇది పూర్తిగా చట్ట విరుద్ధం. అదేవిధంగా, ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికేట్ (EC) లో మరింత తీవ్రమైన మోసం బయటపడింది. 2024లో అనేక క్యాన్సిలేషన్ డీడ్స్ నమోదు చేయబడి, పాత చెల్లుబాటు అయ్యే లావాదేవీలు రద్దు చేయబడ్డాయి. ముఖ్యంగా, 2004 లింక్ డాక్యుమెంట్లను పక్కన పెట్టి 1998 లింక్ డాక్యుమెంట్లను ఆధారంగా తీసుకుని మళ్లీ రిజిస్ట్రేషన్లు చేయడం ద్వారా హక్కుల శ్రేణిని పూర్తిగా మార్పిడి చేశారు. జిల్లా రెవెన్యూ అధికారులు అయిన తహసీల్దార్/MRO, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (RDO), జిల్లా కలెక్టర్‌కు చట్టపరంగా విస్తృత అధికారాలు ఉన్నాయని గమనించాలి. ముఖ్యంగా తెలంగాణ రైట్స్ ఇన్ ల్యాండ్ అండ్ పట్టాదార్ పాస్‌బుక్స్ చట్టం, 1971 (Sections 5, 5A, 5B) ప్రకారం మోసం లేదా తప్పుడు సమాచారం ఆధారంగా నమోదైన ఎంట్రీలను సవరించడం, రద్దు చేయడం వీరి బాధ్యత. అలాగే తెలంగాణ ల్యాండ్ రెవెన్యూ చట్టం, 1317 ఫస్లీ ప్రకారం భూ రికార్డులను పర్యవేక్షించడం, సవరించడం వీరి అధికార పరిధిలోనే ఉంటుంది. అదనంగా ధరణి/భూ భారతీ వ్యవస్థ ప్రకారం భూమి రికార్డులను సరిచేయడం, అక్రమ ఎంట్రీలను తొలగించడం వీరి కర్తవ్యం. “మోసం జరిగిన లావాదేవీలు చట్టపరంగా శూన్యం” అనే న్యాయ సూత్రం ప్రకారం, ఇటువంటి అక్రమ రికార్డులను కోర్టు జోక్యం లేకుండానే రద్దు చేయగల అధికారాలు రెవెన్యూ అధికారులకు ఉన్నాయి. కాబట్టి ఈ అధికారాలను వినియోగించడంలో ఆలస్యం చేయడం బాధ్యతా రాహిత్యంగా పరిగణించబడుతుంది, ప్రజలు ఈ విషయంపై అధికారులను ప్రశ్నించే హక్కు కలిగి ఉంటారు.
ఈ మొత్తం వ్యవహారం ఒక పద్ధతిశీల మోసం అని స్పష్టమవుతోంది. ఇందులో అసలు సేల్ డీడ్స్‌ను దాచిపెట్టడం, ధరణి రికార్డులను మార్చడం, లింక్ డాక్యుమెంట్లను మార్పిడి చేయడం మరియు ఇప్పటికే అమ్మిన ప్లాట్లను మళ్లీ విక్రయించడం జరుగుతోంది. ఈ చర్యలు చట్టపరంగా శూన్యం, చెల్లనివి మరియు చట్టంలో లేనివి. ఈ విషయంపై ప్రజావాణి ద్వారా ఫిర్యాదు నమోదు చేయబడింది, అడ్వకేట్ వి. రవికృష్ణ ద్వారా జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించబడింది. ఇలాంటి కేసులపై ఇప్పటికే క్రిమినల్ కేసులు నమోదైనప్పటికీ, అక్రమ రికార్డులు సరిచేయకపోతే బాధితులకు న్యాయం జరగదు. ఈ నేపథ్యంలో బాధితులు జిల్లా పరిపాలన వెంటనే జోక్యం చేసుకుని అక్రమ సేల్ డీడ్స్, క్యాన్సిలేషన్ డీడ్స్, పట్టాదార్ పాస్‌బుక్స్ రద్దు చేయాలని, ధరణి రికార్డులను సరిచేయాలని, అసలు యజమానుల హక్కులను పునరుద్ధరించాలని, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన భూ పరిపాలనలో తీవ్రమైన లోపాలను, అధికారుల ప్రమేయంపై తీవ్రమైన అనుమానాలను వ్యక్తం చేస్తోంది. తక్షణ చర్యలు తీసుకోకపోతే బాధితులు హైకోర్టును ఆశ్రయించడానికి సిద్ధంగా ఉన్నారు. ఇతర బాధితులు కూడా ముందుకు వచ్చి తమ హక్కుల కోసం పోరాడాలని విజ్ఞప్తి చేశారు.



**వి. రవికృష్ణ**
**హైకోర్టు అడ్వకేట్**

# కాంగ్రెస్ తోనే సుస్థిర పాలన సాధ్యం

- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్
- పాలమూరు కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న మహేష్ కుమార్ గౌడ్

**జయభేరి, దేవరకద్ర :**



రాష్ట్రంలో మరోసారి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వ మేనని టిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, ఏఐసిసి ఇన్చార్జ్ సచిన్ సావంత్ , స్థానిక ఎమ్మెల్యే యెన్నం. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి , మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కొరకు విభేదాలకు తావు లేకుండా అందరం ఐక్యంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేసే దిశగా మనమంతా కలిసి పని చేద్దామని, కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రాహుల్ గాంధీ ప్రధాని అవుతారన్నారు.రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తపరిచారు. మాజీ డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ప్రతిష్టతకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి వారి కష్టసుఖాల్లో భాగస్వాములు కావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి అన్నారు.

చల్లా వంశీ చంద్ రెడ్డి మరియు డీసీసీ అధ్యక్షులు శ్రీ సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు దక్కుతాయని అన్నారు. నూతన కార్యవర్గం పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలని, ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి పార్టీని మరింత బలంగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషిచేసిన మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఒబెదుల్లా కొత్వాల్ , దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) లను మహేష్‌కుమార్ గౌడ్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ మేయర్, డిప్యూటీ మేయర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు, జిల్లా పార్టీ అనుబంధ సంఘాల విభాగాల అధ్యక్షులు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపాలిటీ చైర్మన్లు, వైస్ ఛైర్మెన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.







**కీ.శే. గరిపల్లి అశోక్**
నిర్యాణం 08-.4-.2010

## 16 వర్ధంతి

నాన్న మీరు లేరన్న నిజం 16 సం. లైన మరచిపోలేని చేదు అనుభవం... కన్న తండ్రి గా మీ ప్రేమను ఈ జన్మకు మరచిపోలేను... మీరెక్కడ ఉన్నమా మంచిని కోరుకునే మనసు నీది...

శోక తప్త హృదయంతో...
కూతురు, అల్లుడు
సరిత జీవన్ గౌడ్.

# తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా విజ్ఞప్తి



**జయభేరి, అనకాపల్లి:**

పరీక్షలు ముగిసి వేసవి సెలవులు ప్రారంభం కానున్న నేపథ్యంలో, విద్యార్థులు మరియు చిన్న పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా ఉంచాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా కోరారు. సెలవుల్లో సరదా కోసం పిల్లలు ప్రమాదకరమైన జలాశయాల వద్దకు వెళ్లకుండా చూడటం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.పిల్లలు సరదాగా ఈత కొట్టడానికి లేదా స్నానాల కోసం సమీపంలోని చెరువులు, బావులు, కాలువలు, సముద్ర తీరం మరియు నీటి కుంటల వద్దకు వెళ్లే అవకాశం ఉంటుందని నీటి లోతు తెలియక, ప్రవాహ వేగానికి లోనై ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయే ముప్పు ఉందని కాబట్టి తల్లిదండ్రులు పిల్లలను ఒంటరిగా అటువైపు వెళ్లనివ్వకూడదని సూచన చేసారు.సెలవుల్లో పిల్లలను ఆటపాటలు, కథల పుస్తకాలు చదవడం లేదా వేసవి శిక్షణ శిబిరాల వైపు మళ్లించడం ద్వారా వారి సమయాన్ని సురక్షితంగా మరియు ఉపయోగకరంగా మార్చవచ్చు అని అన్నారు.జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని ప్రజలు కూడా సహకరించాలి అని ఎస్పీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా ప్రమాదం సంభవిస్తే వెంటనే డయిల్ 100/112 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

# ఆనంద.. మానందమాయే..

- కోయిల్ సాగర్ నీటి విడుదల అదనంగా రెండు రోజులు పెంపు
- ఆనందంలో ప్రాజెక్టు ఆయకట్టు రైతులు
- వందల ఎకరాలకు ప్రాణం పోసిన నీరు
- ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఆయకట్టు రైతుల కృతజ్ఞతలు

**జయభేరి, దేవరకద్ర :**



మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన ప్రాజెక్టులలో ఒకటైన భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు సరఫరా చేసే నీటి గడువును మరో రెండు రోజులు పెంచారు. ఎమ్మెల్యే జిఎంఆర్ కృషితోనే అది సాధ్యమైంది. దీంతో ప్రాజెక్టు ఆయకట్టు రైతులు సంతోష పడుతున్నారు. హర్షం వ్యక్తపరుస్తున్నారు. కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు నీటిని సరఫరా చేసే సాగునీటి గడువు ఈనెల 6న ముగిసింది. అయితే ప్రాజెక్టు కింద వేసిన వరి పంటకు ఇంకా నీరు అవసరం ఉంది. ఒకవేళ నీరు అందకపోతే దాదాపు వందల ఎకరాల వరి పంట ఎండిపోయే పరిస్థితి దాపురించింది. దీంతో ప్రాజెక్టు ఆయకట్టు రైతులు సమస్యను వెంటనే దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) దృష్టికి హుటాహుటిన తీసుకెళ్లారు. రైతు కుటుంబం నుండి పుట్టిన ఎమ్మెల్యే జిఎంఆర్ ఆయకట్టు రైతులు ఆవేదనను గుర్తించారు. వెంటనే సంబంధిత అధికారులకు ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు సరఫరా చేసే నీటి గడువును మరో రెండు రోజులు పాటు పెంచాలని ఆదేశించారు. దీంతో ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశానుసారం సంబంధిత అధికారులు కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు నీటిని సరఫరా చేసే గడువును మరో రెండు రోజులపాటు పెంచారు. దీంతో ఎండిపోయే స్థితికి చేరుకున్న పంటకు ఈ నీరు ప్రాణం పోసినట్లయింది. ఆయకట్టుకు నీటిని అదనంగా మరో రెండు రోజులపాటు విడుదల చేయడంతో రైతుల హర్షం వ్యక్తపరుస్తున్నారు. ఎమ్మెల్యే జిఎంఆర్ కు వారు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఎమ్మెల్యే చేసిన ఈ మేలును ఎప్పుడూ మరవమని ఆయకట్టు రైతులు అంటున్నారు. రైతుల బాధను అర్థం చేసుకునే ఓ ఎమ్మెల్యే తమకు ఉండటం వారు అదృష్టంగా భావిస్తున్నారు.

# మాజీ సీఎం వైయస్ జగన్ ను మర్యాద పూర్వకంగా కలిసిన కూండ్రపు

**జయభేరి, పరవాడ:**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంగళవారం పెందుర్తి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం సమన్వయ కర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ తో పాటు వైయస్సార్సిపి నాయుకులు ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కూండ్రపు కృష్ణం నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేస్తూ కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఉండాలని నిరంతరం ప్రజా సమస్యలు పై ప్రజల పక్షాన మీ య్నొక్క గళాన్ని వినిపిస్తూ పోరాటం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కూటమి ప్రభుత్వం య్నెక్క నిరంకుశ పాలన వైఫల్యాలను ప్రజలకు తెలియజేయండని పార్టీ అభివృద్ధి కోసం సమన్వయంతో అందరూ కలిసి పని చేయాలని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ అబద్ధపు హామీ మోసాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతులను చేయాలని పార్టీ అధినేత జగనన్న సూచించారని కూండ్రపు కృష్ణం నాయుడు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సిపి పరవాడ మండలం యువజన విభాగం అధ్యక్షులు బండారు శ్రావణ్ కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు కూండ్రపు ఉమా మహేశ్వరి,బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కూండ్రపు సన్యాసి నాయుడు (దాదా నాయుడు) నాయుడుపాలెం గ్రామ కమిటీ జనరల్ సెక్రటరీ సన్యాసి రావు, తదితరులు పాల్గొన్నారు





# విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**జయభేరి, మేడిపల్లి :**

శ్రీ చైతన్య ప్రైమ్ స్కూల్, శ్రీ చైతన్య ఒలింపియాడ్ స్కూల్ సంయుక్తంగా ఎస్.కె.జి (SKG) విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలను అత్యంత ఉత్సాహంగా, వేడుకగా నిర్వహించాయి. చిన్నారుల విద్యా ప్రయాణంలో ఈ కీలక మైలురాయిని పురస్కరించుకుని, వారు ప్రాథమిక విద్యలోకి అడుగుపెడుతున్న సందర్భాన్ని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులు సాదర స్వాగతం పలకడంతో కార్యక్రమం ప్రారంభమైంది. పునాది స్థాయి విద్యను విజయవంతంగా పూర్తి చేసినందుకు గుర్తుగా ఎస్.కె.జి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ల ప్రదానం ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన రంగురంగుల, శక్తివంతమైన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారులు తమ ప్రతిభను, ఆత్మవిశ్వాసాన్ని, సృజనాత్మకతను చాటుతూ చేసిన ఈ ప్రదర్శనలు వేడుకకు మరింత శోభను చేకూర్చాయి. విద్యార్థుల ప్రగతికి నిరంతరం సహకరిస్తున్న ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. విద్యార్థులు, తల్లిదండ్రులకు మధుర జ్ఞాపకాలను మిగిల్చిన ఈ వేడుక ఎంతో ఉల్లాసంగా ముగిసింది.

# అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్

- అందజేసిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 07 :**

సమాజంలో చిన్నారుల అభివృద్ధికి అంగన్‌వాడీ టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ ను బీర్ల అయిలయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ ఫోన్ ద్వారా సేవలను మరింత సమర్థవంతంగా అందించవచ్చని తెలిపారు. డిజిటల్ విధానాల ద్వారా పిల్లల ఆరోగ్యం,పోషణ, విద్యకు సంబంధించిన సమాచారాన్ని సులభంగా నమోదు చేసి పర్యవేక్షించవచ్చని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపర్చడంలో స్మార్‌ట్‌ఫోన్లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐన్నాల చైతన్యరెడ్డి, యాదగిరిగుట్ట మున్సిపల్ వైస్ చైర్మన్ బరిగె రమ్య, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# శారీరక దృఢత్వమే లక్ష్యం

- యాదగిరిగుట్టలో పది కిలో మీటర్ల పరుగు చేపట్టిన ఎస్పీఎఫ్ సిబ్బంది



**జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 07 :**

తెలంగాణ ఎస్పీఎఫ్ డీజీ స్వాతి లాక్రా ఆదేశాల మేరకు యాదగిరిగుట్ట ఆలయ భద్రతా విభాగం సిబ్బందికి మంగళవారం 10 కిలోమీటర్ల పరుగు నిర్వహించారు. తులసి కాటేజ్ నుండి మల్లాపురం వరకు సాగిన ఈ పరుగులో అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. సిబ్బందిలో శారీరక దృఢత్వాన్ని పెంపొందించడం,ఒత్తిడిని తగ్గించి భక్తులకు మెరుగైన భద్రత కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని ఇన్స్పెక్టర్ కె. శేషగిరి రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవి, ఏఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడ్ని సన్మానించిన యుగేందర్ రెడ్డి



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ పర్యటనకు మంగళవారం వచ్చిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను దేవరకద్ర మున్సిపాలి వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఆయనకు పూలమాలవేసి, శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ అగ్ని ప్రమాదం

**జయభేరి, రంగారెడ్డి :**

రాజేంద్రనగర్ బండ్లగూడలోని ఒక బట్టల దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. రెండు ఫ్లోర్ లో ఉన్న సిద్ధి వినాయక టెక్స్ టైల్ షాప్ లో ఘటన చోటు చేసుకుంది. ఒక్కసారిగా చెలరేగిన మంటలు మంటలకు తోడు దట్టమైన పొగ అలుముకుంది.స్థానికులు 100కు, అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేసి సమాచారం.

# సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శ్రీకారం

- ప్రజా అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తున్నామన్న మున్సిపల్ చైర్మన్ జాం రవి

**జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 7:**



మూడుచింతలపల్లి మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన తర్వాత అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయి. ఇక మున్సిపాలిటీ పరిధిలోని పొన్నాల లోని 11, 12 వార్డులలో సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. సుమారు 19 లక్షల రూపాయల ఎంపీ నిధుల నుండి జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి గాంధీ బొమ్మ వరకు సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నారు. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ జాం రవి హాజరై పనులను ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీలు వంటి ప్రాథమిక సదుపాయాలు గ్రామ అభివృద్ధికి పునాది లాంటివని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నామని, ప్రతి వార్డులో దశల వారీగా అభివృద్ధి పనులు చేపడతామని స్పష్టం చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్ మాట్లాడుతూ.. సీసీ రోడ్డు పనులు, డ్రైనేజీ పనులు పూర్తవడంతో ప్రజా అవసరాలు తీరుతాయని అన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు పరిష్కారం అవుతాయని, రహదారి సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. పనులను నాణ్యతతో, సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ సనా, కౌన్సిలర్లు కొల్లాస్ రాజు, మ్యాడబోయిన మౌనిక, ఆది అజయ్ కుమార్, కాంట్రాక్టర్ జగన్, రామలింగారెడ్డి, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

- సర్పంచ్ బొత్త రాములు

**జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 06 :**

పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించుకోవాలని సర్పంచ్ బొత్త రాములు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం గంధమల్ల, ఇంద్రనగర్ గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సర్పంచులు బొత్త రాములు, లక్ష్మి రామచంద్రం లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామారావు మాట్లాడుతూ పశువుల్లో గాలికుంటు వ్యాధి సోకితే పాల ఉత్పత్తి తగ్గుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో 331 పశువులకు టీకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామచంద్రారెడ్డి ఉపసర్పంచులు గుమ్మడి బాలరాజు, యాదలక్ష్మి రాములు, ఎల్ఎస్ఏ శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్లు రాఘవేంద్ర, శ్యాంశుద్దీన్, ప్రవీణ్, గోపాలమిత్రలు హర్ష, మహేష్, గ్రామస్తులు మారం శీను, మల్లెపు నరేష్, రైతులు పాల్గొన్నారు.

## కూలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

- కూలీలకు తాగునీరు, విశ్రాంతి స్థలాలు, ప్రథమ చికిత్స సౌకర్యాలు కల్పించాలి. సర్పంచ్



**జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 06 :**

ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ జేరుపోతుల కరుణాకర్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనుల ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు డబ్బులు లేటుగా వస్తున్నాయని, అట్టి విషయమై సంబంధిత అధికారులతో మాట్లాడినట్టు తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని ఆరోగ్యం పై మాట్లాడి ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఉపాధి హామీ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జిట్టా కిషన్ యాదవ్, ఫీల్ అసిస్టెంట్ సస్వాత పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిలో చేర్చండి..!

- గ్రామాల్లో ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం




**జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 07 :**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని దత్తాయపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు చల్ల స్వరూపారాణి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం వేలుపల్లి బుజ్జవానికుంటతండా, వెంకటాపురం గ్రామాలను సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి విద్యా శాఖ చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా బడిబాట కార్యక్రమం పేరిట ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి బడు సౌకర్యాలు, మెరుగైన బోధన, ఇతర అంశాలను తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పిస్తే నాణ్యమైన విద్య అందుతుందని, ఆంగ్ల మాధ్యమంలో పాఠాలు బోధిస్తారని, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహిస్తామని ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తున్నారు. ఏకరూప దుస్తులు, రాత, పాఠ్య పుస్తకాలు ఉచితంగా అందుతాయని వివరిస్తున్నారు. మధ్యాహ్న భోజనం అందుబాటులో ఉంటుందని, క్రీడల్లో శిక్షణ ఇస్తారని ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పొన్నాల సత్తయ్య, మహేశ్వరి సుధాకర్, నరసింహులు, ఇటికాల సౌజన్య, సిఆర్పి వీరస్వామి, పాల్గొన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు




**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు మంగళవారం రైతులు 356 క్వింటాళ్ల ఆర్ ఎన్ ఆర్ ధాన్యాన్ని విక్రయానికి తీసుకువచ్చారు. వీటికి క్వింటాల్ కు అత్యధికంగా రూ. 2243 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.2089 ధర పలికింది. అలాగే 114 క్వింటాళ్ల హంస ధాన్యాన్ని రైతుల విక్రయానికి తీసుకువచ్చారు. వీటికి క్వింటాల్ కు అత్యధికంగా రూ. 1779 ధర పలికింది. అతి తక్కువగా కూడా అంతే అంతే ధర పలికింది.23 క్వింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకువచ్చారు. వీటికి క్వింటాల్ కు అత్యధికంగా రూ.6139 ధర పలికింది. అతి తక్కువగా రూ. 6089 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

# ఆరోగ్యం కోసం కలిసికట్టుగా విజ్ఞానంతో నిలబడదాం

**జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 07 :**




ఆరోగ్యం కోసం కలిసికట్టుగా విజ్ఞానంతో నిలబడదామని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి.మాధవి లత అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో ఉన్న బాలల సంరక్షణ కేంద్రాలను సందర్శించి వసతులు ఇతర అంశాలను పరిశీలించి చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ల సమగ్ర నిర్వహణకు ఆశ్రమ నిర్వహణకు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆరోగ్యం పరిశుభ్రత నేడు సమాజంలో ఫాస్ట్ ఫుడ్ అధికంగా ఉండి అనారోగ్యానికి గురికావాల్సి వస్తుందని దానిని నివారణ చేయాల్సిన సెల్ ఫోన్లను చూడడం మానడం ద్వారా మానసికంగా ఆరోగ్యపరంగా దెబ్బతింటామని దానిని కూడా నియంత్రించడంతో జాగ్రత్త వహించాలని అన్నారు. ఈ సంవత్సరం ఆరోగ్యం కోసం కలిసికట్టుగా విజ్ఞానంతో నిలబడదామని నిదానంతో ఈరోజు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా చైతన్య పరుస్తున్నామని అన్నారు మాదాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన న్యాయ సంరక్షణ మద్దతు కేంద్రంలో న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయ సలహా న్యాయవాది నాగరాజు పాల్గొని వరకట్నం నిషేధం గృహహింస చట్టాలు శిక్షలు అంశాలపై రాజ్యాంగంలోని ఆరోగ్య హక్కుల అంశాలపై పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక కార్యకర్త ఈరగళ్ళ మహేందర్ కు అరుదైన గౌరవం

- సేవా కార్యక్రమాలకు గాను దళిత రత్న అవార్డు ప్రధానం
- మహేందర్ ను అభినందించిన పలువురు ప్రముఖులు

**జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 7:**




మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక సేవకులు, కళాకారులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా సమాజ సేవల్లో చురుగ్గా పాల్గొంటున్న దేవరయాంజాల్‌కు చెందిన సామాజిక కార్యకర్త ఈరగళ్ళ మహేందర్ సేవలను గుర్తిస్తూ ఆయనకు "దళిత రత్న అవార్డు"ను ప్రదానం చేశారు. ఈ అవార్డును జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ సుదర్శన్ బాబు , జాతీయ కళా మండలి అధ్యక్షులు యన్ వై అశోక్ చేతుల మీదుగా అందచేశారు. ఈరగళ్ళ మహేందర్ దళితుల అభ్యున్నతి, విద్య, సామాజిక చైతన్యం, సేవా కార్యక్రమాల్లో విశేషంగా కృషి చేసినందుకు ఈ విశిష్ట పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డితో పాటు పలువురు మహేందర్ ను అభినందించారు. మహేందర్ కు అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఆయన ఇలాంటి సేవ కార్యక్రమాలు మరింత విస్తరింప చేయాలని ఆకాంక్షించారు.

# గ్రామ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోరతా

- ముత్యాలమ్మ జనసేన యువ నాయకుడు అర్జిల్లి అప్పలరాజు

**జయభేరి, పరవాడ:**



పరవాడ మండలం ముత్యాలమ్మ పాలెం గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు జనసేన పార్టీ నాయకుడు అర్జిల్లి అప్పలరాజు మంగళవారం గ్రామం మొత్తం పర్యటన చేసి సమస్యలు అడిగి తెలిసికొన్నారు.అందులో భాగంగా గ్రామంలో దోమలు,కుక్కలు, డ్రైనేజీ మరియు తాగునీటి సమస్యలు ఉన్నాయని ఈ సమస్యలు అన్ని కూడా స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు దృష్టికి తీసుకువెళ్లి ఆయన ఆధ్వర్యంలో సహకారంతో పరిష్కరిస్తామని అక్కడ ఉన్నటువంటి ప్రజలకు హామీ ఇచ్చారు.ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందే విధంగా తాము కృషి చేస్తాం అని ఈ సందర్భంగా ఆయన తెలియజేసారు. ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ జన సైనికులు బొంది దుర్గారావు , చింతకాయల ముత్యాలు, చింతకాయల రాజు ,బొంది ప్రసాదు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



## యువకుడ్ని సన్మానించిన సీపీ

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 7 :**

హైదరాబాద్ నగరంలోని గోల్కొండ సమీపంలో ఆపదలో ఉన్న ఓ ఎనిమిదేళ్ల బాలికను సమయస్ఫూర్తితో రక్షించాడు మహ్మద్ ఫిరోజ్ అనే యువకుడు. ఈ నెల 1వ తేదీన అబిడ్స్ ప్రాంతంలోని పాఠశాల ముగిసిన తర్వాత, ఇంటికి వెళ్తున్న బాలికను మెహదీపట్నం హిల్స్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ సలీం మాయమాటల నమ్మించి తన ఆటోలోకి ఎక్కించుకుని గోల్కొండ పరిసరాల్లోని ఓ నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు.చుట్టూ ఎవరూ లేకపోవడంతో ఆటోలో ఉన్న బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించాడు. అదే సమయంలో మసీదు నుండి బయటకు వస్తున్న ఫిరోజ్.. ఆటోలో చిన్నారి ఏడుస్తుండటాన్ని గమనించాడు. అనుమానం వచ్చి వెంటనే ఆటోను అడ్డుకున్నాడు. భయంతో వణికిపోతున్న చిన్నారిని ప్రశ్నించగా, డ్రైవర్ తనతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని ఏడుస్తూ చెప్పింది. నిందితుడిని ఫిరోజ్ నిలదీయడంతో, ప్రమాదాన్ని ఊహించిన ఆటో డ్రైవర్ బాలికను అక్కడే వదిలేసి పరారైయ్యాడు.ఏడుస్తున్న బాలికకు ధైర్యం చెప్పిన ఫిరోజ్ వెంటనే అప్రమత్తమై, బాలిక దగ్గరున్న ఐడీ కార్డు లో ఉన్న ఫోన్ నెంబర్ ఆధారంగా ఆమె తండ్రికి సమాచారం అందించాడు. తమ కుమార్తె కనిపించకపోవడంతో అప్పటికే ఆందోళనతో స్కూల్ వద్ద బాలిక తల్లిదండ్రులు ఏడుస్తూ వెతకడం ప్రారంభించారు. విధులు ముగించుకుని వెళ్తున్న అబిడ్స్ పీఎస్ బ్లూ కోట్స్ కానిస్టేబుళ్లు సాయికృష్ణ, కేదార్ సింగ్ లు ఈ విషయాన్ని గమనించారు. ఫిరోజ్ ఫోన్ చేసిన విషయాన్ని వారు తెలుసుకుని తక్షణమే గోల్కొండకు చేరుకుని బాలికను సురక్షితంగా తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ కేసులో నిందితుడు ఆటోడ్రైవర్ సలీంను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు, ఆటోను సీజ్ చేశారు.ఆపదలో ఉన్న బాలికను రక్షించిన తీరు ,కేసు వివరాలు తెలుసుకున్న హైదరాబాద్ సీపీ సజ్జనార్ మమ్మద్ ఫిరోజ్ ను సీపీ కార్యాలయానికి పిలిపించి సత్కరించి, నగదు రివార్డ్ ను అందించారు.ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మాట్లడుతూ సాటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు స్పందించే గుణం సమాజానికి ఆదర్శమన్నారు.నేరం జరుగుతున్నప్పుడు మౌనంగా ఉండకుండా, బాధ్యతాయుతమైన పౌరుడిగా ఫిరోజ్ స్పందించిన తీరును కొనియాడారు.సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలాంటి సమయస్ఫూర్తిని, సాహసాన్ని అలవరచుకోవాలన్నారు. నేర రహిత సమాజం దిశగా పౌరులు చూపే ఇలాంటి చొరవ వెలకట్టలేనిదన్నారు సజ్జనార్.అలాగే, సమర్థవంతంగా పనిచేసి బాలికను క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించిన బ్లూ కోట్స్ కానిస్టేబుళ్లు సాయికృష్ణ, కేదార్ సింగ్ లను ప్రత్యేకంగా అభినందించారు.

## నా లవర్ తో మాట్లాడించండి.. లేదంటే దూకేస్తా

**జయభేరి, జయశంకర్ భూపాలపల్లి :**

తన ప్రేయసితో మాట్లాడించాలంటూ ఏకంగా 11kv హైటెన్షన్ విద్యుత్ టవర్ ఎక్కిని యువకుడు మూడు గంటల పాటు హల్చల్ చేసాడు. గణపురం మండలంలో ఘటన జరిగింది. ధర్మారావు పేట గ్రామానికి చెందిన సూర రాజు అనే యువకుడు ఒక యువతిని ప్రేమించగా.. ఇటీవల సదరు యువతి రాజు ఫోన్ నంబర్ను బ్లాక్ చేసింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన రాజు, మోరంచ సమీపంలోని విద్యుత్ ట్రాన్స్మిషన్ టవర్ ఎక్కి హంగామా చేసాడు. టవర్ పై యువకుడిని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. నువ్వు కిందకు వస్తే మీ ప్రియురాలి ఇంటికి తీసుకెళ్లి మాట్లాడిస్తామని నమ్మబలికి, ఎట్టకేలకు పోలీసులు అతడిని క్షేమంగా కిందకు దించారు.

## హెచ్చార్సీ ఎదుట మహిళ ఆత్మహత్యాయత్నం

**జయభేరి, హైదరాబాద్ :**

గాంధీనగర్ పోలీసులు వేధిస్తున్నారంటూ మానవ హక్కుల కమిషన్ కార్యాలయం ఎదుట మహిళ ఆత్మహత్యాయత్నం చేసింది. నాంపల్లి వద్ద ఉన్న మానవ హక్కుల కమిషన్ కార్యాలయం ఎదుట కవాడిగూడకు చెందిన శ్రావణి అనే మహిళ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అక్కడే విధుల్లో ఉన్న పోలీసులు గమనించి ఆమెను అడ్డుకున్నారు.

# సన్ రైజ్ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

- అన్ని పోటీ ప్రవేశ పరీక్షలకు ఉత్తమమైన కోచింగ్ సెంటర్
- ఉత్తమ విద్య- ఉజ్వల భవిష్యత్తు సన్ రైజ్ తోనే సాధ్యం



**జయభేరి, దేవరకొండ :**

విద్యార్థులు తమ లక్ష్యాన్ని సాధించే వరకు సన్ రైజ్ కోచింగ్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని డిండి రోడ్డులోని పాత కవిత బిఎడ్ కాలేజ్ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన సన్ రైజ్ కోచింగ్ సెంటర్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతంలోని విద్యార్థులకు ఇంత మంచి సౌకర్యం కలిగిస్తున్న కోచింగ్ సెంటర్ యాజమాన్యానికి ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు.

ఈ యొక్క కోచింగ్ సెంటర్లో నవోదయ విద్యాలయం, స్టేట్ సైనిక్ స్కూల్,ఆల్ ఇండియా సైనిక్ స్కూల్, .రాష్ట్రీయ మిలిటరీ స్కూల్,గురుకుల పాఠశాల, ఏకలవ్య పాఠశాల వంటి పోటీ పరీక్షలకు రెసిడెన్షియల్ / సెమీ రెసిడెన్షియల్ / డే స్కాలర్ సౌకర్యాలతో,నవోదయ పూర్వ విద్యార్థులచే నిర్వహిస్తున్నటువంటి ఈ యొక్క అవకాశాన్ని దేవరకొండ ప్రాంత ప్రజలు, పరిసర ప్రాంత ప్రజలు అందరూ వినియోగించుకోవాలని కోరారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి నిపుణులైన ఫ్యాకల్టీ చే సబ్జెక్టులపై పట్టు సాధించడానికి, అనుభవజ్ఞుల మార్గదర్శకత్వంలో, క్రమశిక్షణతో సన్ రైజ్ కోచింగ్ సెంటర్ ను ఉపయోగించుకోవాలని కోచింగ్ సెంటర్ యాజమాన్యం కేతావత్ మంజు నాయక్, కేతావత్ జైపాల్ సింగ్, కేతావత్ గౌతమి తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరేడుగొమ్ము మండల అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య, మాజీ జెడ్పిటిసి నేనావత్ బాలు, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

- డాక్టర్ రసజ్ఞ సందర్శించినారు

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఆర్టీసీ డిపోలో మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా తార్నాక హాస్పిటల్ నుండి డాక్టర్ రసజ్ఞ సందర్శించినారు. డ్రైవర్స్, కండక్టర్స్, మెకానిక్స్, సూపర్వైజర్స్, ఆర్టీసీ ఉద్యోగస్తుల అందరికీ ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు, సలహాలు, సూచనలు చేశారు. మద్యపానం, ధూమపానం లాంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. వ్యాయామం, నడక ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చు అన్నారు. గుండె పోటు వచ్చినప్పుడు CPR ఎలా చెయ్యాలి అనే విషయాన్ని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ డిపో మేనేజర్ పడాల సైదులు, అసిస్టెంట్ ఇంజనీర్ వెలుగు కృష్ణయ్య ,సిబ్బంది డాక్టర్ ని ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో TI3 దీపలాల్,వెల్ఫేర్ బోర్డు మెంబర్స్ పాపరాజు, సమద్, హెల్త్ వాలంటీర్ రామకోటి ఉద్యోగస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

## నల్లా పైపులు పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

- సర్పంచ్ భూక్యా వీరన్న



**జయభేరి, నెల్లికుదురు, ఎప్రిల్ 7 :**

గ్రామానికి తాగునీరు అందించే ప్రధాన పైపు లైనును పగలగొట్టి ఆటంకం కలిగిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని దుర్గా భవాని తండా సర్పంచ్ భూక్యా వీరన్న అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ స్థలానికి సంబంధించిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈవిదంగా నల్లా పైపు లైనును పగలగొట్టడం సరైన పద్ధతి కాదన్నారు. మంగళవారం ఉదయం సుమారు 50 మంది పిన్యా తండా వాసులు గడ్డపారలు, పారలతో వచ్చి పైపు లైనును ధ్వంసం చేస్తుండగా అడ్డుకోబోయిన తమ జీపీ సిబ్బంది, పంపు ఆపరేటర్ గుగులోత్ బాలాజీపై దాడిచేశారన్నారు. బాధితులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు, పై అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు.

**పైపు లైన్ పునరుద్ధరించి నీటి సౌకర్యం కల్పించండి..**
**ఎంపీవో బానోత్ పద్మ**
**బాధ్యులపై కేసులు నమోదు చేస్తాం ఎస్సై రమేష్ బాబు**

వెల్లికురు మండలంలోని గ్రామంలో పైపు లైనును ధ్వంసం చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు. సర్పంచ్, ఎంపీవో తో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. సమస్యలు ఉంటే సామరస్యంగా పరిస్కారం చేసుకోవాలన్నారు. తాగునీటికి ఆటంకం కల్గిస్తే ప్రస్తుత ఎండాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు.

## వైస్సార్సీపీ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ప్రారభోత్సవం

- మాజీ మంత్రి గుడివాడ



**జయభేరి, పరవాడ:**

పెందుర్తి నియోజకవర్గం జీవీఎంసీ పరిధి లంకెలపాలెం గ్రామ ఆరాధ్య దేవత పరదేశిమాంబ అమ్మవారు పండుగ మహోత్సవం సందర్బంగా వైయస్ఆర్ కాంగ్రేస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో ఆర్కే గ్రౌండ్ నందు నిర్వహించిన వైస్సార్సీపీ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ప్రారభోత్సవానికి కమిటీ వారి ఆహ్వానం మేరకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల వైయస్ఆర్ కాంగ్రేస్ పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ , మాజీ మంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ చోడవరం నియోజకవర్గం సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ పాల్గొని టాస్ వేసి మ్యాచ్ ను ప్రారభించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల నియోజకవర్గం పరిశీలుకులు పయిల శ్రీనివాసరావు, వైయస్ఆర్ కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, చోడవరం నియోజకవర్గం పరిశీలకులు గండి రవికుమార్, పరవాడ మండల జడ్పీటీసీ పయిల సన్యాసిరాజు, జీవీఎంసీ 79 వ వార్డ్ మరియు 85 వ వార్డ్ వైయస్ఆర్ కాంగ్రేస్ పార్టీ ముఖ్యనాయకులు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొడుకు కనిపించట్లేదని బావిలో దూకి తండ్రి బలవన్మరణం

**రంగారెడ్డి ;**

కేశంపేట మండలం సంతాపూర్ గ్రామంలో విషాదం నెలకొంది. శనివారం ఉదయం కన్నయ్య (11) ఇంట్లో నుండి బయటకు వెళ్లి, కనిపించకుండా పోయాడు. బాలుడి అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు చేసి తల్లిదండ్రులు యాదయ్య, సరిత, శనివారం రాత్రి బంధువుల ఇంటికి వెళ్లారు. రెండు రోజులుగా తన కుమారుడు కనిపించడం లేదని బంధువుల దగ్గర బాధ పడి తీవ్ర మనస్తాపానికి గురై పొలంలో ఉన్న బావిలో యాదయ్య దూకాడు. తండ్రి శవం కోసం గాలించారు. ఆదే బావిలో బాలుడు కన్నయ్య మృతదేహం కుడా లభించింది.



## గౌరాయపల్లి గ్రామంలో ఘనంగా బోనాల పండుగ

**జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 07 :**

యాదగిరిగుట్ట మండలంలోని గౌరాయపల్లి గ్రామంలో వడ్డెరవాడలో ఎల్లమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మంగళవారం అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు చప్పుళ్లు,గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.

## హనుమాన్ గుడికి విరాళం ఇచ్చిన సర్పంచ్ విజయలక్ష్మి యాదగిరి

- విరాళం అందజేస్తున్న సర్పంచ్ విజయలక్ష్మి యాదగిరి



**జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 07:**

వర్గల్ మండలం మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి యాదగిరి యాదవ్ గ్రామ అభివృద్ధి లో భాగంగా గ్రామంలో హనుమతుని గుడి నిర్మాణానికి తనవంతు 50000 (యాభై వెయ్యిలు) రూపాయలు గుడి పెద్దలు గురుస్వామి, కుక్కలా అంజగౌడ్ కు అందజేశారు . ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ గ్రామంలో ముందు మరిన్ని గ్రామ అభివృద్ధి, సేవలో తనవంతు సహాయం,కృషి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వారంతపు మార్కెట్ ను ప్రారంభించిన సర్పంచ్



**జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 07 :**

వర్గల్ మండలం నాచారం గ్రామంలో నూతనంగా సర్పంచ్ ఆధ్వర్యంలో వారంతపు మార్కెట్ ను ప్రారంభించారు. ఈ మార్కెట్ ప్రతి మంగళవారం ఉంటుందని మార్కెట్ సభ్యులు మరియు గ్రామస్తులు తెలపారు. ఈ మార్కెట్లో కుటుంబ అవసరాలకు కావలసిన సరుకులు అందుబాటులో ఉంటాయని సర్పంచ్ తెలపారు.వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



## క్రీడలకు పేదరికం అడ్డుకారాదు

- రగ్బీ క్రీడాకారుడికి కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం
- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడి మంచి పేరు తెచ్చుకోవాలి
- మా ప్రోత్సాహం ఎల్లవేళలా ఉంటుంది
- కే ఎం పీ హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ కొండమల్లేపల్లి



**జయభేరి, కొండమల్లేపల్లి :**

క్రీడలలో ఎదగడానికి పేదరికం అడ్డుకారాదని కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు అన్నారు. చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని డిఎం కుంట గ్రామానికి చెందిన అందుగుల శివలింగ స్వామి క్రీడాకారుడికి కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మంగళవారం 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని డిఎంకుంట గ్రామానికి చెందిన అందుగుల పెద్ద ముత్యాలు పెద్ద రమణ దంపతుల కుమారుడు శివలింగ స్వామి దేవరకొండ లోని బీసీ గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. రగ్బీ ఆటపై మక్కువతో ఎనిమిదవ తరగతి నుండే శిక్షణ ప్రారంభించాడు. కోచ్ ల సహకారంతో అంచలంచలుగా ఎదుగుతూ జాతీయస్థాయిలో ఆడే వరకు ఎదిగాడు. పలుమార్లు రాష్ట్రస్థాయిలో ఆడి పథకాలను సాధించాడు. ఈ నెల 20న బీహార్లో జరిగే జాతీయ పోటీలో పాల్గొనాల్సి ఉంది. ఆర్థిక సహాయం కోసం కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులను కోరగా సభ్యుల సహకారంతో 20 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు క్రీడా విద్యార్థి శివకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్, విప్పలపల్లి జితేందర్ యాదవ్, దండు రవికుమార్, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి,పి సైదులు, అందుగుల వెంకటేష్, గ్యార యాదగిరి, బొడ్డుపల్లి మల్లికార్జున్, అందుగుల పరమేష్, ఎండి లతీఫ్, పొగాకు మల్లేష్ యాదవ్, భోనగిరి వెంకటేష్, మలికంటి ఆంజనేయులు, భూతరాజు అంజన్ కుమార్, మహేందర్, సత్యం, రాజేందర్, విటల్ తదితరులు పాల్గొన్నారు.

## బాలవికాస నిదానపురంలో చలివేంద్రం ఏర్పాటు

- బాలవికాస తెరిస్సా సేవలు అభినందనీయం
- ప్రారంభించిన సర్పంచ్ పూజారి రేణుక జనార్ధన్



**జయభేరి, దంతాలపల్లి, ఏప్రిల్07 :**

మండలంలోని నిధాన పురం గ్రామంలో మంగళవారం రోజు బాలవికాస ఆధ్వర్యంలో దాతలు గ్రామ సర్పంచ్ పూజారి రేణుక జనార్ధన్ జలదానం ఏర్పాటు చేశారు గ్రామ ప్రజల దాహార్తి తీర్చడానికి ఉపయోగపడుతుందనివారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలవికాస సేవలు అభినందనీయమని అన్నారు పర్యావరణ పరిరక్షణ చెట్లు నాటించడం మహిళాభివృద్ధి పథకాలు వల్ల ఎంతో మంది మహిళలకు ధైర్యం చైతన్యం కలిగిందని అన్నారు బాలవికాస వ్యవస్థాపకులు బాలథెరిస్సా అక్క ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పూజారి ఉప్పలయ్య గునిగంటి అనిల్ పూజారి సుధాకర్ చిర్ర యా కన్నా చిత్తలూరి వినయ్ యాసని పరుశరాములు గుండాల మురళి జటంగి బుచ్చయ్య గునిగంటి మల్లయ్య స్కూల్ హెచ్ ఎం శ్రీను స్కూల్ టీచర్ మమత అంగన్వాడి టీచర్ మంగమ్మ ఇమ్మడి రంజిత్ విలేజ్ లీడర్ గుణగంటి యాకాంత కాగు వెంకటమ్మ గుండ్ల లచ్చమ్మ చిర్ర పుల్లమ్మ మల్లపాక వెంకటమ్మ గుండ్ల ప్రమీల బాలవికాస ప్రతినిధులు కందునూరి సుకన్య మార్గం శోభారాణి చిలకమా రి యాకలక్ష్మి విలేజ్ లీడర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## టిపిసిసి అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

- హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి మంగళవారం వచ్చిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్ రెడ్డి, ఏఐసిసి ఇన్చార్జి సచిన్ సావంత్ లకు దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఘనంగా స్వాగతం పలికారు. సందర్భంగా గజమాలతో వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బొండు మల్లెలా బొద్దుగా ఉండేది..

చాలా మంది హీరోయిన్స్ అప్పటికీ ఇప్పటికీ చాలా మారిపోతుంటారు. కొంతమందిని గుర్తుపట్టడం కూడా కష్టం అయిపోతుంది. మొదటి సినిమాతో పోల్చుకుంటే ఇప్పుడు చాలా మంది హీరోయిన్స్ మరింత అందంగా, మరింత గ్లామరస్ గా మారి ప్రేక్షకులను కవ్విస్తున్నారు. వారిలానే ఇప్పుడు మనం మాట్లాడుకోబోయే అమ్మడు కూడా.. ఈ ముద్దుగుమ్మ కెరీర్ బిగినింగ్ లో బొద్దుగా భలే ఉండేది. ఇప్పుడు సన్నజాజిలా మారిపోయి అందరిని అవాక్ అయ్యేలా చేస్తుంది. అంతే కాదు హాట్ హాట్ ఫొటోలతో కుర్రాళ్ల మతిపోగొడుతోంది. ఈ బ్యూటీ తెలుగులో ఒకే ఒక్క సినిమా చేసింది. ఆ సినిమా పర్లేదు అనిపించుకుంది. కానీ ఆసినిమాలో నటించిన ఈ భామ మాత్రం అందరి దృష్టి ఆకర్షించింది. ఆమె ఎవరంటే.. ఇక సుదీర్ బాబు నటించిన సినిమాల్లో భలేమంచి రోజు అనే సినిమా ఒకటి. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా 2015లో విడుదలైంది. ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంది. కానీ భారీ హిట్ మాత్రం అందుకోలేకపోయింది. ఈ మూవీలో సుధీర్ బాబు తన నటనతో ఆకట్టుకున్నాడు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో హీరోయిన్ గా నటించిన బ్యూటీ గుర్తుందా.? ఆమె ఇప్పుడు ఇండస్ట్రీలో క్రేజీ హీరోయిన్.. అప్పటికీ ఇప్పటికీ చాలా మారిపోయింది. ఆమె మరెవరో కాదు పేరు వామికా గబ్బి.. ఇప్పుడు ఆమె చాలా క్రేజ్ ఉన్న హాట్ బ్యూటీ. అవును వామికను ఇప్పుడు చూస్తే ప్యూజులు ఎగిరిపోవాల్సిందే.. భలేమంచి రోజు సినిమా సమయంలో ఆమె కాస్త బొద్దుగా కనిపించింది ఈ చిన్నది. కానీ ఇప్పుడు జీరోసైజ్ లోకి మారి అందరిని అవాక్ అయ్యేలా చేస్తుంది. అంతే కాదు తన అందాలతో కుర్రకారుకు కిర్రెక్కిస్తుంది ఈ అమ్మడు. ఈ ముద్దుగుమ్మ పంజాబీ, హిందీ సినిమాలతో పాటు తెలుగు, మలయాళ సినిమాల్లోనూ నటించింది. మొన్నామధ్య వరుణ్ ధావన్ ,కీర్తిసురేష్ జంటగా నటించిన బేబీ జాన్ సినిమాలో నటించింది. ఇక ఇప్పుడు అక్షయ్ కుమార్ నటిస్తున్న భూత్ బంగ్లా సినిమాలో నటిస్తుంది. సోషల్ మీడియాలో ఈ బ్యూటీ షేర్ చేసే హాట్ ఫోటోలకు కుర్రాళ్లు ఫిదా అవుతున్నారు.



## అనేక గందరగోళాల మధ్య

# అఖిల్ లెనిన్ రిలీజ్ డేట్ ఫిక్స్

టాలీవుడ్‌లో భారీ చిత్రాల విడుదల తేదీలు వరుసగా మారుతూ ఉండటం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఒక సినిమా వాయిదా పడితే మరో సినిమాపై ప్రభావం చూపుతూ ఇది చైన్ రియాక్షన్‌లా మారుతోంది. రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' చిత్రం మళ్లీ వాయిదా పడే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మొదట ఈ చిత్రాన్ని మార్చి 27న విడుదల చేయాలని భావించిన చిత్రబృందం, షూటింగ్ ఆలస్యం కారణంగా ఏప్రిల్ 30కి మార్చింది. అయితే ఇప్పుడు ఆ తేదీ కూడా సాధ్యం కాదనే అభిప్రాయం ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తోంది. 'పెద్ది' విడుదల తేదీపై స్పష్టత లేకపోవడం ఇతర సినిమాలపై కూడా ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా అఖిల్ నటిస్తున్న 'లెనిన్' చిత్రం ఎక్కువగా ప్రభావితమైంది. మొదట 'పెద్ది' ఏప్రిల్ 30న విడుదల అవుతుందనే కారణంతో 'లెనిన్'ను వాయిదా వేశారు. అయితే పెద్ది మళ్లీ వాయిదా పడ్డా కూడా లెనిన్ ఆ డేట్ కి వచ్చే పరిస్థితి లేదు. ఈ రోజు అఖిల్ బర్త్ డే సందర్భంగా మూవీ నుండి పోస్టర్ విడుదల చేస్తూ జూన్ 26న లెనిన్ రిలీజ్ కానుందంటూ ప్రకటించారు. దీంతో అక్కినేని అభిమానులు ఆ రోజు కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరోవైపు ఈ రోజు లెనిన్ నుండి ఏదైన టీజర్ వస్తుందేమోనని ఫ్యాన్స్ ఎంతో ఆశగా ఎదురు చూడగా, వారికి నిరాశే ఎదురైంది. లెనిన్ మూవీకి 'వినరో భాగ్యము విష్ణు కథ' ఫేం మురళీ కృష్ణ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్నాడు. అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన టైటిల్ గ్లింప్స్, సాంగ్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. శివాజీ కీలకపాత్రలో నటిస్తున్నారు. తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. మనం ఎంటర్‌ప్రైజెస్ ఎల్ఎల్‌పీ, సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్స్‌పై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. అఖిల్ సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన అఖిల్ ఆ తర్వాత వచ్చిన హలోతో అంతగా అలరించలేకపోయాడు. ఇక ఆ తర్వాత మోస్ట్ ఎలిజబుల్ బ్యాచిలర్, మిస్టర్ మజ్ను, లాస్ట్‌గా ఏజెంట్ మూవీలో నటించారు. ఇప్పటి వరకూ సరైన హిట్ పడలేదు.

# ఒంటికన్ను రాక్షసుడితో మెగా పోరాటం?



అగ్ర హీరో చిరంజీవి నుంచి రానున్న 'విశ్వంభర' సినిమా గురించి ఓ ఆసక్తికరమైన విషయం వెలుగు చూసింది. సోషియో ఫాంటసీ అద్భుతంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఒంటికన్ను రాక్షసుడితో చిరంజీవి చేసే యుద్ధం హైలైట్‌గా ఉంటుందట. ఈ యాక్షన్ ఎపిసోడ్‌ని హాలీవుడ్ స్థాయిలో రూపొందించారని ఇన్‌సైడ్ టాక్. ఈ సినిమాలోని ప్రధాన ఆకర్షణలో ఈ ఎపిసోడ్ ఒకటని తెలుస్తున్నది. నిజానికి ఈ సినిమా ఈ సమ్మర్‌లోనే విడుదల కావాలి. కానీ తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం సమ్మర్ రేస్ నుంచి కూడా ఈ సినిమా తప్పుకున్నదని తెలుస్తున్నది. సీజీ వర్క్ బ్యాలన్స్ ఉండటం వల్ల ఇంకాస్త ఆలస్యం అయ్యే అవకాశం ఉందని సమాచారం. త్రిష కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి మల్లిడి వశిష్ట దర్శకుడు. సంగీతం: ఎం.ఎం.కీరవాణి, నిర్మాతలు: విక్రమ్, వంశీ, ప్రమోద్, నిర్మాణం: యూవీ క్రియేషన్స్.

# డెకాయిట్ బ్లాక్‌బస్టర్ అవ్వడం పక్కా




'మా మావయ్య యార్లగడ్డ సురేంద్ర అంటే నాకెంతో ఇష్టం. ఆయన కోసమే వచ్చాను. తప్పకుండా సుప్రియ మంచి సినిమా తీసే ఉంటుంది. జనం మెచ్చే సినిమా చేయాలనే కసితో ఈ టీమ్ పనిచేశారని ట్రైలర్ చూస్తే తెలుస్తున్నది. అడివి శేష్ మంచి నటుడు. సినిమా సినిమాకూ నటుడిగా ఎదుగుతూ వచ్చాడు. మృణాళ్‌ఠాకూర్ అన్ని భావాలూ పలికించగల నటి. వీరిద్దరితోపాటు ఈ టీమ్ అందరికీ ఇది బెస్ట్ మూవీ అవ్వాలని ఆశిస్తున్నా' అని అగ్ర హీరో వెంకటేశ్ అన్నారు. అడివి శేష్, మృణాళ్‌ఠాకూర్ జంటగా రూపొందిన పానిండియా రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ 'డెకాయిట్'. షానియోల్ డియో దర్శకుడు. సుప్రియ యార్లగడ్డ నిర్మాత. ఈ నెల 10న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో అతిథిగా పాల్గొన్న వెంకటేశ్ పై విధంగా స్పందించారు. మరో అతిథి స్టార్‌బోయ్ సిద్ధు జొన్నలగడ్డ చిత్రం విజయంపై ఆశాభావం వెలిబుచ్చారు. చిత్ర కథానాయకుడు అడివి శేష్ మాట్లాడుతూ 'సినిమా చూసుకున్నాక చాలా గ్రేట్‌గా అనిపించింది. నన్ను నిలబెట్టడానికి ఎంతోమంది పడిన కష్టం ఈ సినిమా. మా డైరెక్టర్ షానియోల్ డియో విజన్, సుప్రియ సపోర్ట్ లేకపోతే ఈ సినిమా లేదు. అయిదు సినిమాలు చేస్తే చాలు అనుకున్న నేను ఇంతమంది అభిమానాన్ని పొందగలడం గొప్ప ఫీలింగ్. ఈ సినిమాలో కామన్ ఫ్యాక్టర్ లవ్. ఈ సినిమాలోని నా పాత్రలో ఆకాశమంత ప్రేమను చూస్తారు. మృణాళ్‌ఠాకూర్ కేరక్టర్ ఈ సినిమాకు బ్యాక్‌బోన్. ముఖ్యంగా ఇంట్రవెల్‌లో ఆమె పాత్ర పిచ్చెక్కిస్తుంది. ఏప్రిల్ 10న థియేటర్లకు వస్తున్నాం. మనసుపెట్టి చేసిన సినిమా. మంచి సినిమా. తెరపై మా కష్టాన్ని చూసి దీవించండి' అని చెప్పారు. ఇంకా చిత్రబృందంతో పాటు నిర్మాతలు డా.సురేశ్‌బాబు, మైత్రీ రవిశంకర్, సూర్యదేవర నాగవంశీ, అభిషేక్ అగర్వాల్, దామోదరప్రసాద్, స్వప్నాదత్, జాన్వీనారంగ్, సునీల్ నారంగ్, దర్శకులు సాయిమార్తాండ్, శశికిరణ్ తిక్కా, శౌరవ్, కార్తీక్ ఘట్టమనేని, రాహుల్ రవీంద్రన్, సన్నీ సంజయ్, రచయిత అబ్బూరి రవి కూడా మాట్లాడారు.




# నాకు బ్రేకప్ అయ్యింది..

ఉప్పెన సినిమా తర్వాత కృతిశెట్టి నటించిన బంగార్రాజు సినిమా మంచి హిట్ గా నిలిచింది. ఆతర్వాత నానితో కలిసి శ్యామ్ సింగరాయ్ సినిమాలో నటించింది. ఈ మూవీ కూడా మంచి విజయాన్ని అందుకుంది. దాంతో ఈ చిన్నది టాలీవుడ్ లక్కీ బ్యూటీగా మారిపోయింది. కానీ ఆతర్వాత సీన్ రివర్స్ అయ్యింది.. ఈ బ్యూటీ చేసిన సినిమాలన్నీ వరుసగా ఫ్లాప్ అయ్యాయి. వరుసగా యంగ్ హీరోల సరసన సినిమాలు చేసింది. కానీ ఆ సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టాయి. దాంతో కృతిశెట్టి సినిమాల స్పీడ్ తగ్గించేసింది. తెలుగులో పెద్దగా ఆఫర్స్ అందుకోలేకపోయింది. ప్రస్తుతం తమిళ్, మలయాళ సినిమాలో నటిస్తుంది ఈ చిన్నది. ఈ క్రమంలోనే ఇప్పుడు ప్రదీప్ రంగనాథ్ తో కలిసి లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలా ఉంటే ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా కృతిశెట్టి చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. తన లైఫ్ లో ప్రేమ, బ్రేకప్ గురించి మాట్లాడుతూ.. తాను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నానని తెలిపింది కృతి. అయితే ఓసారి బ్రేకప్ అయ్యిందని తెలిపింది. ఈ విషయం మా అమ్మకు కూడా తెలుసని కృతి శెట్టి చెప్పుకొచ్చింది. అదేవిధంగా తనపై నెగిటివ్ కామెంట్స్ చేస్తే సోషల్ మీడియాలో బ్లాక్ చేస్తా అని తెలిపింది కృతి.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**